# క్విజ్ పోటీ విజేతలకు ప్రోత్సాహకాలు

**బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే:** నగరంలో వేర్వేరు పాఠశాలల విద్యార్థులకు వైడ్ క్విజ్ పేరిట పియర్‌సన్ సంస్థ నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు సోమవారం నగదు ప్రోత్సాహకాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఫ్రీడమ్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు అభయ్ బెస్త్రపల్లి, స్నేహ్ కె.లహురిక విజేతలుగా నిలిచి రూ.10వేల వంతున నగదు ప్రోత్సాహకాన్ని అందుకున్నారు. హెచ్‌ఎస్‌ఆర్ లేఔట్‌లోని నేషనల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అగస్త్య, మ్యాథ్యూ జార్జి రెండోస్థానంలో నిలిచి రూ.5వేల ప్రోత్సాహకానికి అర్హత సాధించారు. నగరంలోని 17 పాఠశాలల నుంచి 127 జట్లుగా విద్యార్థులు క్విజ్‌లో పాల్గొన్నారు. సంస్థ ప్రతినిధి హరీశ్ దొరైస్వామి ప్రోత్సాహకాలను అందజేశారు.




చెక్కు, ప్రశంసాపత్రాలతో విజేతలు